Programme on
Meet the Executive
Resource Person: Sri. V. Kesavarao
Retd. D. G. M. of BSNL, Vijayawada 15.03.2016



**Sri. V. Kesavarao, Retd. D. G. M. , BSNL, Vijayawada giving his talk**

**Staff & Students at the Programme**





**Staff & Students at the Programme**

**Paper Clippings:**

## నైపుణ్యాలతోనే విజయ సోపానం

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం తరగతి గదుల్లోని విజ్ఞానానికి పరిమితం కాకుండా తమలోని నైపుణ్యాలకు పదును పెట్టాలని బీఎస్ఎన్ఎల్ డీజీఎం వి కేశవరావు అన్నారు కొత్తపేట కేబీఎన్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో మీట్ ది ఎగ్జిక్యూటివ్ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం డిగ్రీలు చదివినంత మాత్రాన ఉపాధి అవకాశాలు రావన్నారు డిగ్రీలతో పాటుగా ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకున్నప్పుడే ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు ఆ దిశగా విద్యార్థులు తమ ప్రయాణం కొనసాగించాలని సూచించారు విద్యార్థులు తమ తమ డిగ్రీలతో పాటుగా ప్రతిభకు పదును పెట్టే ఇతర డిప్లమో కోర్సులను కూడా చేయడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుందన్నారు విజయవాడ రీజనల్ డీజీఎం హరిబాబు మాట్లాడుతూ డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగం కోసం వచ్చిన వారిలో కేవలం 18 శాతం మాత్రమే ఉపాధిని అందుకోవడానికి అవసరమైన అర్హతలు ఉంటున్నాయన్నారు 82 శాతం మంది కేవలం డిగ్రీలకే పరిమతమవుతున్నారన్నారు పారిశ్రామిక సంస్థల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల అర్హతలు ఉండటం లేదని చెప్పారు ఈ కార్యక్రమంలో పీజీ కాలేజీ డైరక్టర్ రమణమూర్తి సీనియర్ అధ్యాపకులు మజరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు

## నైపుణ్యాల పెంపుతోనే రాణింపు

వన్‌టౌన్: విద్యార్థులు నై పుణ్యాలు పెంచుకుంటేనే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటారని బీఎస్ఎన్ఎల్ విజయవాడ రిటైర్డ్ డీజీఎం కేశవరావు అన్నారు. కేబీఎన్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో 'మీట్ ది ఎగ్జిక్యూటివ్ ప్రొగ్రామ్'ను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన వీ.కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రధాన డిగ్రీలతో పాటు ప్రతిభకు పదను పెట్టి డిప్లొమో కోర్సులను చేయడంతో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. బీఎస్ఎన్ఎల్ విజయవాడ రీజియన్ డీజీఎం (టెక్నాలజీ) హరిబాబు మాట్లాడుతూ డిగ్రీలు పూర్తి చేసి జాబ్ మార్కెట్‌లోకి వచ్చిన వారిలో కేవలం 18 శాతం మాత్రమే ఉపాధిని అందుకోవటానికి అవసరమైన అర్హతలు ఉంటున్నాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పీజీ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ డీవీ రమణమూర్తి మాట్లాడుతూ తమ ఎంబీఏ విద్యార్థుల్లోని నైపుణ్యతను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు బీఎస్ఎన్ఎల్ ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు మజరున్నీసాబేగం పాల్గొన్నారు.

సాక్షి Wed, 16 March 2016
epaper.sakshi.com/c/9143